క్లుప్తంగా

బూత్ కమిటీల నియామకం


నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

మునుగోడు: మండలంలోని ఊకొండి, సింగారం, గంగోరిగూడెం గ్రామాల్లో మంగళవారం బీజేపీ బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణు, మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు మాదగోని నరేందర్ గౌడ్, బండారి యాదయ్య, బొల్గూరి రమేష్, కంభంపాటి నర్సింహ, అనిల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అధ్యక్షుడిగా సులేమాన్


నియామక పత్రం అందుకుంటున్న సులేమాన్

మునుగోడు: దళిత సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడిగా జీడిమడ్ల సునీల్ సులేమాన్ నియమితులయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుర్రాల పరమేష మంగళవారం సులేమాన్‌కు నియామక పత్రం అందజేశారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా



ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నల్లగొండ: ఏబీసీడబ్ల్యూఓ(అసిస్టెంట్‌బీసీ వెల్ఫేర్ అధికారి)పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టల్ వర్కర్ల విషయంలో జరిగిన అవినీతిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బీసీ వెల్ఫేర్ డీడీ రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కుంచం కావ్య, కోరె రమేష్, స్పందన, అంజలి పాల్గొన్నారు.

స్నేహితురాలికి పూర్వ విద్యార్థుల చేయూత

కట్టంగూర్ : మండల కేంద్రంలోని సాందీపని ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2005–06 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థిని రేణుక ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతోంది. విషయం తెలుసుకున్న ఆమెతోపాటు చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం కట్టంగూర్‌లో రూ.60వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సిద్దగోని మల్లేష్, పి.సంతోష్‌రెడ్డి, రేకల అశోక్, శిల్ప, కాపుగంటి ప్రవంతి, శ్వేత, అనిత, దోమల సబిత, శిరీష, ఐ.రాజు, పెద్ది సతీష్, సీహెచ్ మధు, వెంకటేశ్వర్లు, బత్తిని రాజు, ముత్యాల అశోక్, మౌనిక, ప్రియాంక, సాధ్వీమణి, నాగమణి, గిరి, శ్రీను పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న శేఖర్

మునుగోడు: మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామానికి చెందిన నిరుపేద జంగిలి శ్రవణ్ వివాహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వట్టికోటి శేఖర్ మంగళవారం రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో జంగిలి నాగరాజు, గుండు రవీందర్, జాల కృష్ణ యాదవ్, శివప్రసాద్ పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

చౌటుప్పల్ : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన బూత్ కమిటీని మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఎస్సీ మోర్చా పార్లమెంట్ సహ ఇన్‌చార్జ్ ఉబ్బు భిక్షపతి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, శక్తికేంద్రం ఇంచార్జీ ఆలె చిరంజీవి, పట్టణ ఉపాధ్యక్షుడు గట్టు మొగులయ్య, బూత్ అధ్యక్షుడు కొండూరు దుర్గయ్య, బొలమోని శ్రీశైలం, సిలివేరు సురేష్, కందుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలకు మోక్షమెప్పుడు !

- శాలిగౌరారం మండలంలో వరికోతలు ప్రారంభం
- కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో మిల్లులకు ధాన్యం అమ్ముతున్న రైతులు


ఎన్‌జీ కొత్తపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయనున్న ప్రదేశంలో నిల్వ ఉన్న ధాన్యం

శాలిగౌరారం: మండలంలో ప్రస్తుత యాసంగి సీజన్ వరికోతలు ఇప్పటికే ముమ్మరంగా జరుగుతున్నాయి. కానీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ నేటికీ మొదలు కాకపోవడంతో వరికోతలు చేపట్టిన రైతులు తమ ధాన్యాన్ని మిల్లర్లకు అమ్ముకుంటున్నారు. దీంతో మద్దతు ధర లభించక రైతులు నష్టపోతున్నారు.

నేటికీ మంజూరు కాని కేంద్రాలు

శాలిగౌరారం మండలంలో ప్రస్తుత యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం జిల్లా ఉన్నతాధికారులు మండల అధికారుల నుంచి ప్రతిపాదనలు కోరారు. కానీ నేటికి ధాన్యం కొనుగోలు కేంద్రాల మంజూరు మాత్రం జరుగలేదు. ఆయా కేంద్రాలకు గన్నీబ్యాగులు, కాంటాలు, రవాణాకు సంబంధించి లారీల ఏర్పాటుతో పాటు మిల్‌ట్యాగింగ్(ధాన్యం దిగుమతులకు మిల్లుల కేటాయింపు) ప్రక్రియ చేపట్టాల్సి ఉంది. ఇవన్నీ జరిగితేనే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతుంది.

13 కేంద్రాలకు ప్రతిపాదనలు

శాలిగౌరారం మండలం నుంచి ప్రస్తుత యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం మండల అధికారులు 13 కేంద్రాలకు ప్రతిపాదనలు పంపారు. అందులో ఐకేపీ ఆధ్వర్యంలో రామాంజాపురం, గురుజాల, భైరవునిబండ, చిత్తలూరు, ఆకారం గ్రామాల్లో, పీఏసీఎస్(ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం) ఆధ్వర్యంలో శాలిగౌరారం, తిరుమలరాయునిగూడెం, అడ్లూరు, మాధారంకలాన్, ఎన్‌డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఎన్‌జి కొత్తపల్లి, తుడిమిడి, రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రామగిరి, మనిమద్దె గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు.

తగ్గనున్న పంట దిగుబడులు

ప్రస్తుత యాసంగి సీజన్ ఆరంభంలోనే సాగునీటి వనరుల సమస్య తలెత్తడంతో మండలంలో సాగు విస్తీర్ణం తగ్గింది. దీనికితోడు తెగుళ్లు, రోగాలతో పంటలు దెబ్బతిన్నాయి. భూగర్భ జలాలు అడుగంటడంతో సుమారు రెండు వేల ఎకరాల్లో వరి పూర్తిగా ఎండిపోయింది. ఫలితంగా పంట దిగుబడులు గణనీయంగా తగ్గనున్నాయి. ఇదిలా ఉండగా నేటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో ఇప్పటికే వరికోతలు పూర్తి చేసిన రైతులు ధాన్యం ఆరబోసి నిల్వ చేయలేక పచ్చి ధాన్యాన్నే మిల్లులకు అమ్ముకుంటున్నారు. అకాల వర్షాలు వస్తాయనే భయంతో రైతులు పచ్చి ధాన్యం అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం త్వరితగతిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరికి మద్దతుధర అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

రూ.500 బోనస్ ఇవ్వాలి



“ప్రస్తుత యాసంగిలో రైతులు వరిపంట సాగుచేసి తెగుళ్లు, రోగాలతో పాటూ నీళ్లులేక పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారు. పంట దిగుబడులు తగ్గుతున్నందున ప్రభుత్వం రైతులకు మద్దతు ధరతో పాటూ రూ.500 బోనస్ ఇచ్చి ఆదుకోవాలి. లేకపోతే రైతులు అప్పులపాలు అవుతారు.

–కట్ట వెంకట్‌రెడ్డి, రైతు నాయకుడు, అడ్లూరు

కొనుగోలు కేంద్రాలు త్వరగా ప్రారంభించాలి



“ఎన్‌జి కొత్తపల్లిలో వరి కోతలు 60 శాతం దాటాయి. కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తారనే ఉద్దేశంతో కేంద్రం ఏర్పాటు చేసే ప్రదేశంలో ధాన్యం నిల్వ చేశాం. అక్కడక్కడ పడుతున్న అకాల వర్షాలు మమ్ములను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ప్రభుత్వం త్వరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

–రావుల వెంకన్న, రైతు, ఎన్‌జి కొత్తపల్లి

ఘనంగా శ్రీకనకదుర్గ ఆలయ వార్షికోత్సవం


ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆశీర్వచనం చేస్తున్న ఆలయ అర్చకుడు

చిట్యాల: పట్టణంలోని శ్రీ కనకదుర్గ ఆలయ 21వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు బొబ్బల పాండురెడ్డి–విమల, మూడ సుదర్శన్–ఉపేంద్ర, పోలా భాస్కర్–సరోజ, బొబ్బల శివశంకర్‌రెడ్డి–శ్వేత, మూడ వెంకటాద్రి–రమాదేవి, పోలా నవీన్–సరిత, బొబ్బల రాంరెడ్డి–సందీప దంపతులు అమ్మవారికి పట్టుచీర సమర్పించి ఒడిబియ్యం పోసి పూజలు చేశారు. పురోహితులు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులుగౌడ్ గణపతి పూజ, దుర్గా హోమం నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డి, ఆలయ డైరెక్టర్లు బుద్ధ విమల, గంజి వెంకటేశం, వరకాంతం నర్సింహారెడ్డి, రుద్రారపు లింగయ్య, వనమా నిఖిల్, జిట్ట సాయిలు, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ నర్రా మోహన్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, భక్తులు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు

అనాథలకు అండగా నిలవాలి

చౌటుప్పల్ : అనాథలకు అండగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణ కేంద్రంలోని అమ్మనాన్న అనాథాశ్రమానికి హైదరాబాద్‌కు చెందిన రెలియేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.10లక్షల విలువైన వివిధ రకాల సామగ్రిని ట్రస్ట్ డైరెక్టర్ రవితో కలిసి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ రవి, కౌన్సిలర్ ఎండీ.బాబాషరీఫ్, బొడిగె బాలకృష్ణ, సుర్వి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌కు వైద్య చికిత్సలో రాయితీ

నల్లగొండ టూటౌన్: పట్టణంలోని నిమ్స్ ఆస్పత్రిలో సీనియర్ సిటిజన్స్ సంఘం సభ్యులకు వైద్య చికిత్సలో 25 శాతం రాయితీ ఇవ్వడానికి ఆస్పత్రి యాజమాన్యం అంగీకరించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల మల్లికార్జున్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం సభ్యులు వైద్య చికిత్స సమయంలో గుర్తింపు కార్డు చూపించి రాయితీ పొందాలని పేర్కొన్నారు.

ప్రేమ సహనానికి ప్రతీక రంజాన్


నకిరేకల్: ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : పవిత్రమైన ప్రేమకు సహనానికి ప్రతీక రంజాన్ మాసమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పట్టణంలోని ముస్లిం మైనార్టీ నాయకుడు రహీం మంగళవారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో పాల్గొని మాట్లాడారు.

చలివేంద్రం ప్రారంభం

నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామంలో భగత్‌సింగ్ యువజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీవెంకన్న, యువజన మండలి అధ్యక్షుడు వడ్డెబోయిన శివ, ప్రతినిధులు ఎర్ర శరత్, జిల్లా దిగ్గోజు వెంకటాచారి, సైదులు, సందీప్, శేఖర్, నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు, మల్లిరెడ్డి రంగారెడ్డి, నకిరేకంటి ఏసుపాదం, గాదగోని కొండయ్య సరిత సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పట్ల జనార్దన్ అమ్మమ్మ జనపాల చినముత్తమ్మ(80) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. మంగళవారం చినముత్తమ్మ చిత్రపటానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చెరుకు సైదులు, బొడ్డు శ్రీను, పందుల గోపాల్, కురుపతి లింగయ్య, మేడబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి


5కే రన్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

నకిరేకల్: ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్, ఆర్ఓ టి.పూర్ణచంద్ర సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నకిరేకల్‌లో మంగళవారం ఓటర్ చైతన్యంపై నియోజకవర్గ స్థాయిలో 5 కే రన్ నిర్వహించారు. ఈ రన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలయ్య, ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు జమురీద్దిన్, మధుసూదన్‌రెడ్డి, ప్రసాద్, కృష్ణ, వెంకటేశ్వరావు, యాకుబ్, పట్టణవాసులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి



మాట్లాడుతున్న డీఈఓ భిక్షపతి

నకిరేకల్ : వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డీఈఓ భిక్షపతి సూచించారు. నకిరేకల్‌లోని రైతు వేదిక భవనంలో నియోజకవర్గ స్థాయి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్లకు పాఠశాలల్లో మౌలిక వసతులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో బాలబాలికలకు టాయిలెట్స్, తాగు నీరు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలను కమిటీ చైర్మన్లు గుర్తించి వచ్చే జూన్ నాటికి పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ శారద, ఎంఈఓ నాగయ్య, ఆయా మండలాల అధికారులు పాల్గొన్నారు.

ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదు పట్టివేత


మర్రిగూడ: నగదు సీజ్ చేస్తున్న ఎస్ఐ రంగారెడ్డి

మర్రిగూడ: ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. నల్లగొండ టౌన్‌కు చెందిన మహమ్మద్ ముదాసిర్ మాల్ నుంచి నల్లగొండకు తన వాహనంలో రూ.3.30లక్షల నగదుతో వెళ్తుండగా మర్రిగూడ మండలం చర్లగూడెం క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా పట్టుకొని సీజ్ చేసినట్లు స్థానిక ఎస్ఐ కె. రంగారెడ్డి తెలిపారు. రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్తే ఆధారాలు తప్పనిసరిగా చూపాలన్నారు. లేని పక్షంలో అట్టి నగదును సీజ్ చేస్తామన్నారు. ఆయన వెంట కానిస్టేబుళ్లు హుస్సేన్, సైదులు, రమేష్, శ్రీనివాస్ ఉన్నారు.

మద్యం సీజ్

రామగిరి(నల్లగొండ): అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిపై తిప్పర్తి పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. కన్నెకల్‌కు చెందిన గంటికంపు లక్ష్మణ్ తిప్పర్తి నుంచి 36 బీర్లు తీసుకెళ్తుండగా తిప్పర్తిలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లక్ష్మణ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి.రాజు తెలిపారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

చిట్యాల: మేడ్చల్ జిల్లా చెంగిచెర్లలో హోలీ ఆడుతున్న మహిళలపై దాడి చేయడం తగదని బీజేపీ నాయకుడు కూనూరు సంజయ్‌దాస్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళలపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కేసు నమోదు చేయాలి

చండూరు: హోలీ సంబరాల్లో భాగంగా ఉప్పల్ సమీపంలోని చెంగిచెర్లలో మహిళలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు పిన్నింటి నరేందర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దాడి చేసినవారిపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ధర్మభిక్షం అందరికీ ఆదర్శప్రాయుడు

నల్లగొండ టౌన్ : ప్రజల మనిషి ధర్మభిక్షం అందరికీ ఆదర్శప్రాయుడని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం ధర్మభిక్షం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సత్యం పాల్గొని మాట్లాడుతూ ధర్మభిక్షం ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో సుంకరి మల్లేశంగౌడ్, లొడంగి శ్రావణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, గురిజ రామచంద్రం, గిరిరామ, కమ్మంపాటి వెంకన్న, విశ్వనాథుల లెనిన్, జిల్లా యాదయ్య, ఎస్.కె.మదార్, యూసుఫ్, దోటి పండరి, కౌసల్య, సుజాత పాల్గొన్నారు.


నల్లగొండ టౌన్ : ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నెల్లికంటి సత్యం


నల్లగొండ రూరల్: ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

జిల్లా కేంద్రంలో ధర్మభిక్షం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

నల్లగొండ రూరల్: మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ధర్మభిక్షం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి స్థానిక విద్యార్థి సంఘం కార్యాలయంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ధర్మభిక్షం జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో కారింగ్ నరేష్, విజయ్, రామన్న, రవికుమార్, కనకాలరెడ్డి, అఖిల, మౌనిక, రాధిక, స్వాతి, రమ్యశ్రీ, అంజలి పాల్గొన్నారు.

చిట్యాల: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని చిట్యాలలో మంగళవారం సీపీఐ, గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మభిక్షం చిత్రపటానికి గీతపనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు, సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బొడిగె సైదులుగౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండీ.అక్బర్, నాయకులు బొల్గూరి లింగయ్య, ఎస్‌కె.షరీఫ్, మేకల భిక్షం, గుండాల సత్తయ్య, కూనూరు పాపయ్య, స్వామి, వెంకటేశం, అశోక్ పాల్గొన్నారు.


చిట్యాల: ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


మునుగోడు : సీపీఐ కార్యాలయంలో ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మునుగోడు: మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని మంగళవారం మునుగోడులోని సీపీఐ కార్యాలయంలో గీతపనివారుల సంఘం ఆధ్వర్యంలో, అదేవిధంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గుర్జ రామచంద్రం, సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొల్గూరి నర్సింహ, ఎండీ జానీ, దుబ్బ వెంకన్న, గౌడ సంఘం నాయకులు నకిరెకంటి యాదయ్య, పోలగోని సైదులు గౌడ్, పంతంగి స్వామి, మాదగోని నరేందర్‌గౌడ్, జాజుల స్వామిగౌడ్, ఐతగోని విజయ్‌గౌడ్, కాటం వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై ధర్మభిక్షం విగ్రహం ఏర్పాటు చేయాలి

మర్రిగూడ: ధర్మభిక్షం విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ధర్మభిక్షం వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి చల్లం పాండు రంగారావు, గీతపనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల నిరంజన్‌గౌడ్, ఆకుల రఘుమయ్య, ఐతగోని వెంకటయ్య, ఇస్కిల్ల మహేందర్, కుక్కడపు ముత్యాలుగౌడ్, వల్లపు కేశవులుగౌడ్, సుభాష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చండూరులో..


చండూరు: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ధర్మభిక్షం చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య, గీతపనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకరయ్య గౌడ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గంట రమేష్, గంట నగేష్, కురుపాటి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.


మర్రిగూడ: నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు


మునుగోడు : గౌడ సంఘం ఆధ్వర్యంలో..


చండూరు : సీపీఐ కార్యాలయంలో..

మహిళలు ఆర్థికంగా ఎదగాలి


మాట్లాడుతున్న కోమటిరెడ్డి లక్ష్మి

నాంపల్లి : మహిళలు ఆర్థికంగా ఎదగాలని సుశీలమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి అన్నారు. నాంపల్లిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మదర్ ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పొందిన వెయ్యి మంది మహిళలకు మంగళవారం సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మదర్ ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్ బొజ్జ సంధ్యారెడ్డి పట్టుదలతో ఇంత మందికి ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా శిక్షణ ఇవ్వడం అభినందనీమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. సొసైటీ చైర్మన్ బొజ్జ సంధ్యారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి, వెంకటయ్య, రఘుపతిరెడ్డి, వెంకన్న గౌడ్, రాజు, శివారెడ్డి, వెంకటయ్య, దుర్గయ్య, చాంద్, దివ్య, శైలజ, ఈద శేఖర్ తదితరులున్నారు.

పోలీసుల కవాతు


నకిరేకల్ పట్టణంలో సీఆర్‌పీఎఫ్ బలగాల కవాతు

నకిరేకల్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం నకిరేకల్‌లో మంగళవారం ప్రధాన వీధుల గుండా సీఆర్‌పీఎఫ్ బలగాలు కవాతు నిర్వహించాయి. అడిషన్ ఎస్పీ రాములునాయక్, డీఎస్పీ శివరాంరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ రమేష్ సీఐ రాజశేఖర్, ఎస్ఐలు గోపికృష్ణ , సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రదానం.. మహాదానం

మాడుగులపల్లి : నేత్రదానం.. మహాదానమని డైమండ్ నేత్ర నిధి అధ్యక్షుడు మాశెట్టి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చెరువుపల్లి గ్రామానికి చెందిన చారుగుండ్ల బాలనర్సయ్య మృతి చెందగా ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు మంగళవారం వాసవీ క్లబ్ గవర్నర్ కమలాకర్ సహకారంతో డైమండ్‌నేత్ర నిధికి అందజేశారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులను వాసవీ క్లబ్ రీజియన్ ప్రతినిధి మిట్టపల్లి విజయభాస్కర్‌రావు, సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో ఐ టెక్నీషియన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు విద్యార్థుల వినతి

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర పాఠశాలలో మూత్రశాలలు ఏర్పాటు చేయాలని కోరుతూ పలువురు విద్యార్థులు మంగళవారం ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్ వినతి పత్రం అందజేశారు. పాఠశాలలో మూత్రశాలలో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న బాత్‌రూమ్‌లను పూర్తి చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా పాఠశాలలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని ఎంపీఓకు విన్నవించారు.